
మరోమారు
జోడీ
కట్టబోతున్న
రష్మిక,విజయ్
మిగతాది 8లో

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 138 | ఆదివారం మే 04 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ఇదండీ..కబురు..



వస్తానన్న టైముకు రావు.. ఏ రోజు వస్తావో తెలియదు..
డుమ్మాలు కొడతావు.. ఇలాగైతే ఎలాగయ్యా?
టంచనుగా ఎలా రావాలో ఈయన్ని చూసి నేర్చుకో

# కేంద్రం కులగణన నిర్ణయం

## రాష్ట్ర ప్రభుత్వం విజయం: భట్టి



**కబురు న్యూస్,ఖమ్మం, మే 03:**
కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు-కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు- తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.



## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్-మంత్రి ఉత్తమ్

**కబురు న్యూస్,హనుమకొండ మే 03:**
ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.

2లో..

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు: మంత్రి పొంగులేటి



**కబురు న్యూస్,హైదరాబాద్,మే 03:**
గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. "తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు. ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వాడుతున్నాం. ఫేజ్-1 నుంచి ఫేజ్-4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలి. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదు" అని పొంగులేటి తెలిపారు.

## ప్రజలకు వేగంగా న్యాయం చేసి.. వారి అభిమానాన్ని పొందాలి: తెలంగాణ డీజీపీ



**కబురు న్యూస్,హైదరాబాద్,మే 03:**
రాష్ట్ర ప్రజలకు వేగంగా న్యాయం చేసి వారి అభిమానాన్ని పొందాలని ఇన్‌స్పెక్టర్లకు డీజీపీ జితేందర్ సూచించారు. పోలీస్ స్టేషన్లకు ప్రజలు వచ్చినప్పుడు వారికి న్యాయం జరిగేలా చూడాలని.. తద్వారా వారికి మిత్రులుగా మారుతారని అన్నారు. ప్రజలకు న్యాయం చేసినప్పుడు పోలీస్ అధికారులు మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని వివరించారు. పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే చెడ్డ పేరు కూడా వస్తుందనే విషయాన్ని పోలీసులు గుర్తుపెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనిట్ల నుంచి వచ్చిన ఇన్‌స్పెక్టర్లతో డీజీపీ సమావేశమయ్యారు.

మిగతాద్ది 2 లో

## రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీ వెళ్లినా ఉపాధి పని దినాలు సగం తగ్గాయి: హరీశ్‌రావు




**హైదరాబాద్:**
ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



## డోంట్ వర్రీ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తాం: మంత్రి ఉత్తమ్

**కబురు న్యూస్ హన్మకొండ మే 03:**
కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం (మే 3) హనుమకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సివిల్ సప్లై, ఇరిగేషన్ శాఖలపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు.రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

2 లో




## మిస్ వరల్డ్ పోటీల ఎఫెక్ట్.. షెల్టర్ హోంలకు బెగ్గర్స్!

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 03:**
మిస్ వరల్డ్ పోటీలకు దాదాపు 120 దేశాల నుంచి అతిథులు వస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ లోని ప్రధాన కూడళ్లలో అడుక్కునే వాళ్లను షెల్డర్ హోంలకు తరలించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో 25 షెల్టర్ హోమ్స్ ఉన్నాయి. నగరంలోని వివిధ సర్కిళ్లలో యాచించుకునే వారిని వాటిలోకి తరలించేందుకు సర్కారు రెడీ అవుతోంది.వీటితోపాటు ఎన్జీవోల ద్వారా నడుస్తున్న సెంటర్లలోనూ యాచకులను అకామిడేట్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందాల పోటీల నేపథ్యంలో నగరానికి వచ్చే అతిథులకు యాచకులు కనిపించొద్దనే ఉద్దేశంలోనే షెల్టర్ హోంలకు తరలిస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది.

2 లో



## ఫ్యూచర్ సిటీలో.. పారిశ్రామిక నగరం ఈ సిటీ ఏర్పాటు... టెలికాం ఉత్పత్తుల కంపెనీలతో మంత్రి శ్రీధర్ బాబు భేటి

- హైదరాబాద్‌లో "ఈ-సిటీ"ను 1000 ఎకరాల్లో అభివృద్ధి.
- 300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సంస్థల అంగీకారం.
- 2,500 ఉద్యోగాలు కలుగనున్నాయి.
- 5G, నెట్‌వర్కింగ్ ఉత్పత్తుల తయారీ కేంద్రాలు ఏర్పాటు.
- పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్.
- టైర్-2, టైర్-3 పట్టణాల్లో ప్రోత్సాహకాలు.
- ఇండో-తైవాన్ బంధం బలోపేతం.

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 03:**
తెలంగాణలో యువతకు ఉపాధి కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న "ఫ్యూచర్ సిటీ"లో వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా "ఎలెక్ట్రానిక్ సిటీ(ఈ సిటీ)ని అభివృద్ధి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

మిగతాది 2లో

## ఎలక్షన్ కోడ్ వల్లే హైదరాబాద్‌లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యం: మంత్రి పొన్నం



**కబురు న్యూస్,హైదరాబాద్,మే 03:**
ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. శనివారం (మే 3) హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు.

2లో..

## రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్ల మృతి

### మలేషియాలో ఉన్న తండ్రిని రప్పించేలా కెటిఆర్ ఏర్పాట్లు




**కబురు న్యూస్,హైదరాబాద్,మే 03:**
నిర్మల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెంబి మండలం లోతేర తండాకు చెందిన అక్కాచెల్లెళ్లు బాణావత్ మంజుల, బాణావత్ అశ్వినీలు శుక్రవారం ఎంసెట్ పరీక్ష రాసి తిరిగే సమయంలో ఆర్మూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బాధిత కుటుంబానికి పూర్తి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చిన కేటీఆర్, మృతుల తండ్రి బాణావత్ రెడ్డి ఉపాధి నిమిత్తం మలేషియాలో ఉండటాన్ని గమనించి, వెంటనే ఆయనను తెలంగాణకు తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.

మిగతాద్ది 2 లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# అప్పన్న సన్నిధిలో అపచారం!



శ్రీమహావిష్ణువు వరాహ లక్ష్మీ నృసింహస్వామి రూపంలో వెలిశాడని లక్షలాదిమంది భక్తులు విశ్వ సించే సింహాచల క్షేత్రం గురించి తెలియని వారెవరూ లేరు. ఏటా గంధం అమావాస్య తర్వాత వచ్చే అక్షయ తృతీయనాడు ఎంతో వేడుకగా జరిగే చందనోత్సవం సందర్భంగా భక్తజనం పోటెత్తుతారు. భక్తుల విశ్వాసాలతో అంతగా ముడిపడి వుండే ఈ చందనోత్సవ సమయంలో చిన్న దుర్ఘటనైనా చోటుచేసుకున్న ఉదంతం ఆలయ చరిత్రలో లేదు. అలాంటిచోట కళ్లుమూసుకుపోయిన పాలకుల సాక్షిగా అపచారం జరిగిపోయింది. కొత్తగా నిర్మించిన గోడ కూలి బుధవారం వేకువజామున ఏడు గురు భక్తులు మరణించటం అందరినీ కలచివేసింది. అసలు చందనోత్సవంనాడు అడుగడుగునా చోటుచేసుకున్న అరాచకం గమనిస్తేనే ఈ ప్రభుత్వానికి పవిత్రోత్సవాలపై భక్తిశ్రద్ధల మాటఅటుంచి ఏదైనా అనుకోనిది సంభవిస్తుందేమోనన్న భయం కూడా లేదని అందరికీ అర్థమైంది. వీఐపీ టిక్కెట్లు, పాస్‌లు పంచుకోవటానికి పెట్టిన శ్రద్ధలో వెయ్యోవంతైనా భక్తులకు సౌకర్యాల కల్పనలో, వారి భద్రతకు చర్యలు తీసుకోవటంలో లేవు. ప్రమాదాలు చెప్పి రావు.అందుకేముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. అంబులెన్స్‌లు, పారా మెడికల్ సిబ్బంది, ఎన్‌డీఆర్‌ఎఫ్‌బృందాలు అందుబాటులో ఉంచుతారు. కానీ విషాదం సంభవించిన క్షణాల్లో బాధితులది అరణ్య రోదనే అయింది. ప్రమాదంలో చిక్కుకున్నవారూ, ఇతరులూ ఆర్తనాదాలు చేస్తుండగా అరగంటకు అధికారులు వచ్చారు. ప్రయోజనం ఏముంది? 3.05 గంటలకు ప్రమాదం జరిగితే ఆ తర్వా తెప్పుడో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అడుగుపెట్టారు. ముందస్తు ఏర్పాట్లుంటే ఆ ఏడుగురూ... లేదా కనీసం వారిలో కొందరైనా ప్రాణాలతో బయటపడేవారు. వెనక్కి తిరిగిచూస్తే ఈ తరహా విషాద ఉదంతాలు ఆయన అధికారం వెలగబెట్టే సమయంలో ఎన్నో జరిగాయని తెలుస్తుంది. 2015లో రాజమహేంద్రవరంలో గోదావరి పుష్కరాల ప్రారంభంనాడే తీవ్ర తొక్కిసలాట జరిగి 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవటం ఎవరూ మరిచిపోలేరు. చిన్నపిల్లలూ, వృద్ధులూ తెల్లారుజామున 4 గంటలనుంచి స్నానాల కోసం నిరీక్షిస్తుండగా చంద్ర బాబు సకుటుంబ సమేతంగా ఉదయం 8.30కు స్నానాదికాలు ముగించుకుని నిష్క్రమించేవరకూ ఎవరినీ అనుమతించలేదు. తర్వాత హఠాత్తుగా స్నానఘట్టానికున్న ఏకైక ప్రవేశ ద్వారాన్ని తెరి చారు.తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకొని భక్తులు కన్నుమూశారు. కృష్ణా పుష్కరాల్లో సుందరీకరణ పేరిట వందల ఆలయాలను కూల్చి, వాటిల్లోని విగ్రహాలను చెత్తబండ్లలో తరలించటం కూడా బాబు హయాంలోని ముచ్చటే. మళ్లీ ఈ పదకొండు నెలల కాలంలో వరస విషాద ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యతాయుత స్థానంలో వున్నానన్న ఇంగితం కూడా లోపించి తిరుమల వేంకటేశుని లడ్డూ కల్తీ జరిగిందంటూ ఆయనే తప్పుడు ప్రచారాన్ని లంకించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ముందస్తు ఏర్పాట్ల వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆరుగురు భక్తులు మరణించారు.ఇక టీటీడీ గోశాలలో గోవుల మృతిఉదంతం సాధారణ భక్తుల ఊహకందనిది. అసలు అలాంటిదేమీ లేదని బాబు బుకాయించగా టీటీడీ ఛైర్మన్, ఈవోలు మృతిచెందిన గోవుల సంఖ్య గురించి తోచిన అంకెలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. దశాబ్దాలుగా హైందవ ధర్మానికీ, దాతృత్వానికీ ప్రతీకగా వున్న కాశీ నాయన ఆశ్రమాన్ని ఈ ప్రభుత్వమే స్వహస్తాలతో నేలమట్టం చేసింది. పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం క్షేత్రంలో ఇటీవల తాబేళ్లు చనిపోవటం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది.ఏమైంది ఈ సర్కారుకు? పగలూ, ప్రతీకారాలూ తీర్చుకోవటానికి పదకొండు నెలల సమయం చాల్లేదా? పాలనపై దృష్టి పెట్టేదెప్పుడు? అసలు చందనోత్సవం వంటి ముఖ్య ఘట్టం కోసం ప్రభుత్వపరంగా చేసిందేమిటి? ఇందుకోసం నియమించిన కమిటీలో మంత్రులకు లోటులేదు. అయిదుగురున్నారు. హైలెవెల్ కమిటీ అన్నారు. అందులో ఒక్కరంటే ఒక్కరికి కొత్తగా కట్టిన గోడ ఎలా వుంటుందో తెలియదు. ఎలాంటిచోట నిర్మించారో, దేంతో నిర్మించారో, నిర్మించి ఎన్నాళ్ల యిందో అంతకన్నా తెలియదు. చందనోత్సవంనాడు వాన పడటం అక్కడ రివాజని కూడా తెలిసి వుండదు.కొండధారలు, ఆకాశగంగ, మాడవీధుల్లో పడిన వర్షమంతా ఇప్పుడు ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలోని మెట్లపై నుంచి కిందకు పోతుందని తెలిసే గతంలోనే రిటైనింగ్ వాల్ నిర్మించారు. కానీ పునర్నిర్మాణం పేరిట పాత గోడను తొలగించి అత్యంత నాసిరకంగా నిర్మించిన పర్యవసానంగా ఘోరం జరిగిపోయింది. ఒకరిద్దరు పెద్దలతోపాటు బంగారు భవిష్యత్తుగల యువభక్తులు కూడా తప్పించుకునే మార్గం దొరక్క సజీవసమాధి అయ్యారు. కూలిన గోడ వెనకున్న గూడుపుఠాణీ కథే వేరు. సొంత మీడియా సైతం దాచలేని కంతలు అందులో ఎన్నెన్నో! మంత్రులు దీనికి బాధ్యత వహించాలి.కానీ, వర్షం మీదా, చిన్న ఉద్యోగుల మీదా దీనిని నెట్టివేసే ప్రయత్నం జరుగుతోంది. తీరి కూర్చుని ఇలాంటి వరస విషాద ఉదంతాలకు కారణమవుతున్న సర్కారుకు ఒక్కరోజైనా అధికారంలో కొనసాగే నైతికార్హత వుందా? లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిని, మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొని రెండ్రోజులైనా గడవకముందే ఆర్భాటంగా అమరావతి పునఃశంకుస్థాపన కార్యక్రమం జరిపారు. కానీ మరణించిన భక్తులస్మృతిలో ఒక్క నిమిషం మౌనం పాటించాలన్న స్పృహ, కనీసం నివాళు లర్పించాలన్న ఇంగితం ఒక్కరికీ లేకపోయింది. ఇదే అసలైన విషాదం.

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు.సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు.

## ఫ్యూచర్ సిటీలో.. పారిశ్రామిక నగరం ఈ సిటీ ఏర్పాటు...

### టెలికాం ఉత్పత్తుల కంపెనీలతో మంత్రి శ్రీధర్ బాబు భేటి

మొదటిపేజీ తరువాయి
300 కోట్ల రూపాయిలను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్స్(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్(తెలంగాణ) ప్రతినిధులతో శనివారం ( మే 3) సచివాలయంలో సమావేశమయ్యారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు.ఈసిటీలో నెలకొల్పే పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్స్ , మల్టీ లేయర్ నెట్వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.టైర్ -2, టైర్ -3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిచ్చి వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా ఉంటుందని హామీ ఇచ్చారు.తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు టీజీఐసీసీ సీఈవో మధుసూదన్, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్ వర్క్స్ ప్రతినిధులు చుయాన్, జాయ్ భట్టాచార్య, డౌగియాస్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్ సింగ్, గీతాంజలి సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ పోటీల ఎఫెక్ట్.. షెల్టర్ హోంలకు బెగ్గర్స్!

మొదటిపేజీ తరువాయి
గతంలో బిల్ క్లింటన్ హైదరాబాద్ వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నారు.ఆ సమయంలో కూడా యాచకులను షెల్టర్ హోమ్స్ కు తరలించారు. కేసీఆర్ హయాంలో ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంక హైదరాబాద్ నగరానికి వచ్చారు. అప్పుడు కూడా యాచకులను షెల్టర్ హోమ్స్ కు తరలించారు. ఇప్పుడు యాచకులను షెల్టర్ హోమ్స్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండటం మిస్ వరల్డ్ పోటీల కోసమేననే వాదన బలంగా వినిపిస్తోంది.

## డోంట్ వర్రీ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తాం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో తెలంగాణలో పండినంత ధాన్యం ఉమ్మడి రాష్ట్రంలో కూడా పండలేదన్నారు.రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్ సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాలలో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్ లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్ల మృతి

### మలేషయాలో ఉన్న తండ్రిని రప్పించేలా కెటిఆర్ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి
కేటీఆర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి అర్ధరాత్రి దాకా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుల మేనమామ కుటుంబానికి అండగా నిలిచి, వైద్యులు, అధికారులు, పోలీసులతో సమన్వయం చేసి మరణాంతర పక్రియను వేగవంతం చేశారు. అనంతరం మృతదేహాలను అంబులెన్స్ ద్వారా స్వగ్రామం లోతేర తండాకు తరలించి, అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోయిన మంజుల, అశ్వినీలు భవిష్యత్తులో ఎంతో సాధించగలిగే విద్యార్థినులు అని, వారి మృతి తీరనిగాయమన్నారు. విదేశాల్లో ఉన్న తండ్రిని వెంటనే రావాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో కేటీఆర్ తక్షణ చర్యలు చేపట్టారని తెలిపారు.

## ఎలక్షన్ కోడ్ వల్లే హైదరాబాద్‌లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యం: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటి సారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.
ఎన్నికల కోడ్ వల్ల హైదరాబాద్ లో ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల (మే) ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు.తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## ప్రజలకు వేగంగా న్యాయం చేసి.. వారి అభిమానాన్ని పొందాలి: తెలంగాణ డీజీపీ

మొదటిపేజీ తరువాయి
“రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించనుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ తమ ప్రాంతాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసులు తమ శక్తి సామర్థ్యాలను చాటుకునే అవకాశం వచ్చింది. అందుకు అనుగుణంగా కృషి చేయాలి. పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకం. దేశంలోనే ఉత్తమ పోలీస్ శాఖగా ఎంపికైన తెలంగాణలో పనిచేస్తున్న సిబ్బంది ఆ స్థాయిని నిలుపుకోవాలి. సాధించింది కొంత మాత్రమే.. చేయాల్సింది ఇంకా ఎంతో ఉంది అనేలా పోలీసులు పనిచేయాలి” అని డీజీపీ సూచించారు.

## హరిరామ్ ఆస్తులపూ ఎసిబి ఆరా

### హరిరామ్ వెనక ఉన్న వారి కూపీలాగే యత్నం

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఈఎన్‌సి హరిరామ్ ఏసీబి కస్టడి కొనసాగుతోంది. ఇప్పటికే హరిరామ్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈఎన్‌సీ హరిరామ్ ను ఐదు రోజుల పాటు కస్టడీకి అనుమతిచ్చింది కోర్టు. శు క్రవారం హరిరామ్ ను చంచల్‌గూడ జైలు నుంచి ఏసీబి కస్టడులోకి తీసుకుంది. ఏసీబీ ప్రధాన కార్యాలయంలో హరిరామ్ ఆస్తులపై ఏసీబీ ఆరా తీస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 13 కోట్ల రూపాయల ఆస్తులను గుర్తించింది ఏసీబి. బహిరంగ మార్కెట్ వీటి విలువ పదిరెట్లు-. వంద కోట్లకు పైగా హరిరామ్ ఆస్తులను గుర్తించింది ఏసీబి. మంగళవారం వరకు హరిరామ్ ను ఏసీబి విచారించనున్నది. కస్టడీలో భాగంగా హరి రామ్ కు చెందిన లాకర్లను ఓపెన్ చేయనున్నది ఏసీబి. లాకర్లు ఓపెన్ చేస్తే హరీ రామ్ ఆస్తుల విలువ పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు. ఇంత భారీ స్థాయిలో ఆస్తులను కూడా పెట్టిన హరిరామ్ వెనకాల ఉన్నది ఎవరు అన్న కోణంలోనూ విచారిస్తోంది ఏసీబీ. హరి రామ్ ఇంట్లో సోదాల సమయంలో స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల వివరాలు సేకరిస్తోంది. స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల పై ఉన్న పేర్లు, వారితో ఉన్న సంబంధాలు పై ఆరా తీస్తున్నారు అధికారులు. హరిరామ్ కు పలువురు బినామీలు ఉన్నట్లు-గా గుర్తించారు. బ్యాంకు అకౌంట్లు-, డాక్యుమెంట్ల, బినామీలతో ఉన్న ఆస్తులు వివరాలను రాబట్టనున్నారు.

## జైలులో వల్లభనేనికి అస్వస్థత ఆస్పత్రికి తరలించిన అధికారులు

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేత వల్లభనేని వంశీ మోహన్ అస్వస్థతకు గురయ్యారు.. వెంటనే విజయవాడ సబ్ జైలు నుంచి విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు జైలు అధికారులు.. బ్యాక్ పెయిన్, వాళ్లు వాయటంతో ఇబ్బంది పడుతోన్న వంశీని.. ఆస్పత్రికి తీసుకెళ్లారు జైలు అధికారులు.. బెజవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వల్లభనేని వంశీకి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు వైద్యులు.. కాగా, సత్యవర్ధన్‌ను భయపెట్టడం, కిడ్నాప్ చేసిన కేసులో వల్లభనేని వంశీ మోహన్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు.. విజయవాడ తరలించారు.. ఆ తర్వాత.. వంశీపై మరికొన్ని ఫిర్యాదులు రావడం.. కేసులు నమోదైన విషయం విదితమే.. ఇక, తాజాగా, గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దాడి ఘటనలో ఫిర్యాదుదారు సత్యవర్ధన్‌ను బెదిరించారని, కులం పేరుతో ధూషించారనే కేసును కొట్టివేసేందుకు నిరాకరించింది హైకోర్టు.. ఈ కేసులో వంశీ పాత్ర ఉన్నట్టు- ప్రాథమిక ఆధారాలు ఉన్నందున కింది కోర్టు కూడా ఉత్తర్వులు ఇవ్వలేదని.. దర్యాప్తు దశలో బెయిల్ మంజూరు చేయడం సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసిన విషయం విదితమే.. మరోవైపు.. అస్వస్థతకు గురైన వల్లభనేని వంశీని జైలు నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించిన జైలు అధికారులు.. వైద్య పరీక్షల అనంతరం తిరిగి సబ్ జైలుకి తీసుకెళ్లారు..

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

- నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం...
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి...

**కబురు న్యూస్,నిజామాబాద్,మే 03 :**
ఈ నెల 4వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లాలో 3398 మంది పరీక్షకు హాజరు కానున్నారని,ఈ మేరకు నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నాలుగు,డిచ్పల్లి,బోధన్ లలో రెండు చొప్పున మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు.జిల్లా కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,గోల్ హనుమాన్ సమీపంలోని కస్బాగల్లీలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,నాగారంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.అలాగే,బోధన్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో,డిచ్పల్లిలోని



తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిల్డింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్ లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు.కాగా,అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున,నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు.నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు,రిజిస్ట్రేషన్,తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో,మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు.అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను,అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు.పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు,పెన్సిళ్లను,ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు.పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు,డిజిటల్ చేతి గడియారాలు,బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని,పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం ఐ.డీ.ఓ.సీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని,9912192692,9885975254 నెంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

# వెల్ నెస్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్





- తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం...

**కబురు న్యూస్,నిజామాబాద్,మే 03 :**
జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ పాత భవనంలో కొనసాగుతున్న వెల్ నెస్ సెంటర్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు.నుడా చైర్మన్ కేశ వేణు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్





కుమార్ లతో కలిసి వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.ఆరోగ్య పరీక్షలు, చికిత్స కోసం వచ్చే రిటైర్డ్ ఉద్యోగులకు తగు సదుపాయాలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెయిటింగ్ హాల్ తో పాటు స్త్రీ,పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్, ఔషధాలను పంపిణీ చేసే గదులను అందుబాటులోకి తేవాలని, వెల్ నెస్ సెంటర్ కు ఆనుకుని ఉన్న గదులకు మరమ్మతులు చేయడంతో పాటు కొత్తగా వెయిటింగ్ హాల్ నిర్మించాలని సూచించారు.ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని,పనులను సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ద్వారా రిటైర్డ్ ఉద్యోగులకు,పాత్రికేయులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనాన్ని కలెక్టర్ సందర్శించారు.సమావేశ మందిరం, పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలని సంఘ ప్రతినిధులు కోరగా,కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రవీందర్ రావు,భూమాగౌడ్,రామ్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ర్యాంకర్ క్రితిని అభినందించిన జిల్లా జడ్జి భరత లక్ష్మి

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,మే 03 :**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాల్లో రాష్ట్ర మొదటి ర్యాంకు 596/600 సాధించిన కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థిని క్రితిని శనివారం జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జివిఎన్ భరత లక్ష్మీ అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మన జిల్లా విద్యార్థి రాష్ట్రస్థాయి మార్కులు తెచ్చుకొని వారి తల్లిదండ్రులకే కాకుండా జిల్లాకు,రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందని కొనియాడారు.ఇంతటి కృషికి కారకులైన కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం ఏస్.క్రీతి మాట్లాడుతూ,కేఓఎస్ లో ఉన్నటువంటి ఐఐటి మెడికల్ ఫౌండేషన్ ఎంతో చక్కగా ప్రణాళిక బద్ధంగా శిక్షణ



ఇవ్వడం వల్ల,కష్టమైన ప్రశ్నలు నేను సులువుగా రాయగలిగాను.ఎలాంటి ఒత్తిడి లేకుండా నేను ఎగ్జామ్స్ రాశానని దానికి కారణం కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ కరికులం నాకు ఎంతగానో దోహదపడిందని తెలియజేసింది.ఈ సందర్భంగా కేఓఎస్ డైరెక్టర్ సిహెచ్.రామోజీరావు మాట్లాడుతూ,విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించే విధంగా విద్యా ప్రణాళికలు కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ లో ఉంటాయని,ఇవన్నీ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ,కేఓఎస్ లో చేర్పించిన నాటినుండి స్కూల్ కరికులం ద్వారా ఎప్పటికప్పుడు వచ్చిన ప్రాబ్లమ్స్ సాల్వ్ చేసుకుంటూ ఉపాధ్యాయులు,డైరెక్టర్లు ఇచ్చినటువంటి ప్రణాళికల్ని తూచా తప్పకుండా పాటిస్తూ మా పాప ప్రిపేర్ అయ్యేదనీ మేము ఇద్దరం డాక్టర్స్ అవడం వల్ల పాపకు ఎక్కువగా టైం స్పెండ్ చేసే వాళ్ళం కాదన్నారు.అయినప్పటికీ కేఓఎస్ విద్యా ప్రణాళికలు మా పాపకి ఎంతో దోహదపడ్డాయన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భాస్కర రావు,వివిధ జ్యుడిషరీ సభ్యులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఏర్గట్లలో ఘనంగా మే-డే ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

**కబురు న్యూస్,ఏర్గట్ల,మే 03:**
టియుసిఐ వారోత్సవాల పిలుపులో భాగంగా మండల కేంద్రం ఏర్గట్లలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ మాస్ లైన్ (ప్రజాపంథా)ఏర్గట్ల,మోర్తాడ్ సంయుక్త మండలాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నూట ముప్పై తొమ్మిదవ మే-డే సందర్భంగా ఎర్ర జెండాను తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఏర్గట్ల మండలం నాయకులు గంగారాం ఎగురవేసారు.అనంతరం మేడే కార్యక్రమాన్ని



ఉద్దేశించి సీపీఐ ఏం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)ఏర్గట్ల,మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి జి.కిషన్ మాట్లాడుతూ,ప్రభుత్వాలు కార్మికుల డిమాండ్ లను నెరవేర్చలని,ఎన్ని ప్రభుత్వాలు మారిన కార్మికుల జీవితాలు మారడం లేదని,వెంటనే వారి డిమాండ్ లను నెరవేర్చి కార్మికులకు ప్రభుత్వాలు అండగా నిలబడాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మాస్ లైన్ (ప్రజాపంథా) కమ్మర్ పల్లి మండల కార్యదర్శి అశోక్,తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి వి.సత్తెమ్మ,గ్రామపంచాయతీ వర్కర్స్,డ్రైవర్ గంగయ్య,రాజమణి,రాము,లక్ష్మి గంగాధర్,రాజన్న,పోశెట్టి,భూమవ్వ,నాగయ్య,ఏర్గట్ల,భట పూర్,తడ్పాకల్,తొర్తి,గ్రామపంచాయతీల కారోబరులు,తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు వేసవిలో శిక్షణ శిబిరాలు





**కబురు న్యూస్,ఏలూరు ప్రతినిధి మే 3:**
జంగారెడ్డిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ద్వారకాతిరుమల మండలం ద్వారకా తిరుమల సెక్టార్ నందు గల 9 పంచాయతీలు పరిధిలో కిషోరి బాలికలకు కిషోరి వికాసం 2.0 వేసవి శిక్షణ కార్యక్రమాలు మే రెండో తారీకు నుంచి జూన్ 10వ తారీకు వరకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది దీనిలో భాగంగా ఈరోజు తిరుమల పంచాయతీలో పావుల వారి గూడెం గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో కిషోరి బాలికలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ శిక్షణ ఉద్దేశించి సూపర్వైజర్ టి మేరీ మాట్లాడుతూ కిషోర్ బాలికలకు ఆరోగ్య సంరక్షణపై వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించడం తోపాటు బాల్యవివాహాలను కట్టడి చేసి బాలికలు హక్కులు ఉపయోగించుకుని ఉన్నతమైన చదువు లు చదువుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం నందు ఏఎన్ఎం నాగ దుర్గ, శివకుమారి, జి ఎం ఎస్ కే ఎస్ అఫ్రీన్, అంగన్వాడి కార్యకర్తలు నిర్మల, మావుళ్ళమ్మ, గంగ, సుల్తాన్ బి, ఆశా వర్కర్లు హెల్పర్స్ కిషోరి బాలికలు పాల్గొన్నారు

# బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లు ఐక్య మత్యంతో రాజ్యాధికారం సాధించాలి



**కబురు న్యూస్, ఏలూరు జిల్లా ప్రతినిధి మే 3:**
ఏలూరు ఈరోజు జిల్లా లో కొత్త రోడ్లో గల నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో దళిత బహుజన నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఫారెస్ట్ బోర్డు డైరెక్టర్ పల్లెం ప్రసాద్ మాట్లాడుతూ అందరం కలిసి ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు మాహాత్మా పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు అఖిల భారత తపాల ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘ పూర్వ స్టేట్ సర్కిల్ సెక్రటరీ జాతీయ ఉపాధ్యక్షుడు దాసరి నాగేంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చిక్కా భీమేశ్వర రావు పోలిమెట్ల దేవకాంతారావు మేడిశెట్టి గిరిబాబు కొత్తల పూర్ణ మల్లికార్జున్ దాసి వెంకటేశ్వర్లు కండవల్లి స్వామిదాసు కర్రి వేణుగోపాల రావు కంచర్ల విజయ్ శేఖర్ బుస్సా తిరుమల రావు బయ్యారపు వెంకటరమణ అడారి సత్యన్నారాయణ పోలిమెట్ల మోజేస్ మాకారపు రాజు ఉమామహేశ్వరరావు భూపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి శనివారం దాతల సహాయంతో శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో

- 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

**కబురు న్యూస్, కారంపూడి మే 3:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహాయంతో ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్నప్రసాద భోజనాలకి ఈ వారం దాతలుగా ఇల్లూరు పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, చిరుమామిళ్ల వీరేశ్వర రావు ధర్మపత్ని జ్యోతి ,యరపతినేని రామయ్య ధర్మపత్ని వరలక్ష్మి, నాగెండ్ల రామలింగేశ్వర రావు ధర్మపత్ని అనూష రాణి ,శ్రీ లక్ష్మీ గణపతి టిఫిన్ సెంటర్ , ఒక దాత. వీరందరూ కలిసి 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ సహాయం చేయడమైనది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఏసీపీ శ్రీనివాస్...



**కబురు న్యూస్,బోధన్ మే 03..**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలను



ఏసీపీ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఆదివారం నీట్ పరీక్ష సందర్భంగా పట్టణ సీఐ వెంకటనారాయణ, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తో కలిసి ఏసీపీ శ్రీనివాస్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలను సందర్శించి, విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# వక్స్ సవరణ చట్టం పై అపోహ,అనవసర ఆందోళనల వల్ల పేద ముస్లింల కు తీవ్ర అన్యాయం ...

**కబురు న్యూస్,మానకొండూరు మే 3:**

- వక్స్ సవరణ బిల్లుతో మైనారిటీ మహిళలు, చట్టపరమైన వారసులకు హక్కులు...
- మైనారిటీలోని అన్ని వర్గాలపేదల అభ్యున్నతి..
- ఒకే చట్టం, న్యాయం, రాజ్యాంగం వర్తించకుండా వక్స్ కి సర్వ హక్కులు ధారబోసిన కాంగ్రెస్...
- వక్స్ పై సవరణలుతెచ్చి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మోడీ సర్కార్..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్స్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని , అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్స్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్స్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారన్నారు.భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్స్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్స్ బోర్డు , లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు వక్స్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్స్ కి సర్వక్కులు దార పోయడం శాపంగా మారాయన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే , వక్స్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. చట్టం, న్యాయం, ఒకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్స్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్స్ వక్స్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్స్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్స్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్స్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్స్ లాంటి చట్టం లేదనీ , కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్స్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్స్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్స్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్స్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్స్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్స్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్స్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్స్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్స్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్స్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్స్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్స్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు.

# ఫైన్ లతో సరి..

- రెస్టారెంట్లు, బెకరీలపై అధికారుల దాడులు
- నాణ్యత లేని ఆహార పదార్థాలు లభ్యం
- లైసెన్సులు ఎందుకు రద్దు చేయరు
- తదుపరి చర్యలకు వెనుకడుతున్న అధికారులు





**కబురు న్యూస్,గోదావరిఖని మే 03:**
రామగుండం కార్పొరేషన్ లో కొన్ని రెస్టారెంట్లు, బెకరీలు నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల కాలంలో తనిఖీలు చేపట్టి ఫైన్లతో సరిపెడుతున్నారు. రెండు మూడు సార్లు ఒకే రెస్టారెంట్ లో నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించినా.. ఎంతో కొంత ఫైన్ రూపంలో వసూలు చేయడం తప్ప తదుపరి చర్యలకు వెనుకాడడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. లక్షల్లో ఆర్జించే ఆదాయానికి వేల రూపాయల జరిమానా వేస్తే ఏ మూలకు సరిపోతుంది అన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. 20 బిర్యానీలు అమ్ముకుంటే చాలు అధికారులు వేసే జరిమానా ఏపాటిదని రెస్టారెంట్ వాళ్ళు గుసగుసలాడుకుంటున్నారు. అంతే తప్ప ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని, శుభ్రతతో కూడిన వంట గదిలో వంటలు చేయాల్సింది పోయి మురికి కూపాల్లాంటి ప్రాంతాల్లో వంటలు చేయడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్న కూడా యాజమాన్యంలో ఎలాంటి స్వచ్ఛత భావం లేకపోవడం శోచనీయం అన్న వాదనలు కూడా వినవస్తున్నాయి. ఏదైనా తప్పు జరుగుతే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తారని భయం ఉంటే తప్ప నాణ్యతలేని ఆహార పదార్థాల సప్లై కి పడదన్న వాదనలు వినవస్తున్నాయి. ఎప్పుడో ఒకసారి తీరికబడిగా ఉన్నప్పుడు మాత్రం అధికారులు తనిఖీలు చేయడం కాకుండా రోజువారి దిన చర్యలో భాగంగా ఒక కాల పట్టిక ప్రకారం రెండు మూడు రోజుల కోమారు రెస్టారెంట్లు బేకరీలు స్వీట్ హౌస్ లపై తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు.

**మిగితావి కనపడడం లేదా...**
కొన్ని రెస్టారెంట్లు, బెకరీలపై మాత్రమే తనిఖీలు చేస్తున్న అధికారులు.. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న పెద్ద పెద్ద రెస్టారెంట్లు కనపడడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తనిఖీ చేసిన వాటిని మాత్రమే మళ్ళీ మళ్ళీ తనిఖీ చేస్తూ.. పెద్ద వాటి జోలికి వెళ్లకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అన్ని రెస్టారెంట్లు, హెూటల్స్, బీకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ లను తనిఖీ చేయాలని, వాటిల్లో ఏవైనా లోపాలు ఉంటే నోటీసులు ఇచ్చి సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**శాన్వి ఫామిలీ రెస్టారెంట్ కు రూ.10 వేల జరిమానా..**
రామగుండం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించి ఎఫ్సిఐ క్రాస్ రోడ్ లో శాన్వి ఫామిలీ రెస్టారెంట్ కు రూ.10 వేలు, నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న చంద్రబాబు కాలనీలోని దేవేందర్ కిరాణా దుకాణానికి రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత,నిర్మాణ సన్నాహక సమావేశం...





**కబురు న్యూస్,హుజురాబాద్ మే 3:**

- కార్యకర్తలను కాపడుకుంటాం..
- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు..
- హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి,నియోజకవర్గ భాద్యుడు ప్రణవ్.

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి తెలిపారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్ లో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ,సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి,సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు.గడచిన కాలంలో ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,భగవాన్ రెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మహిళా పట్టణ,మండల అధ్యక్షురాలు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,డైరెక్టర్లు,ఇళ్ళంధకుంట,హా నుమాన్ దేవాలయాల చైర్మన్లు,డైరెక్టర్లు,సొసైటీ చైర్మెన్లు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ,బ్లాక్ కాంగ్రెస్,కాంగ్రెస్ సేవాదళ్,సోషల్ మీడియా ఇంచార్జిలు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాల పాల్పడితే సహించం

- ఏసీపీ ఏం.రమేశ్
- హత్యయత్నం కేసులో నిందితుల అరెస్ట్




**కబురు న్యూస్, గోదావరిఖని మే 03:**
గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతిపై దాడి కేసులో నిందితుల అరెస్ట్ వివరాలను గోదావరిఖని ఏసీపీ ఏం.రమేశ్ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ నెల 2న ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతి అనే వ్యక్తిపై దాడికి పాల్పడి పారిపోగా అట్టి నిందితులను పట్టుకోవడం కోసం సిపి, డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ ఏం.రమేశ్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డితో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి నిందితులను పట్టునుకొనే క్రమంలో శనివారం గోదావరి నది వద్ద గల సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద ఉన్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఏసిపి, సీఐ సిబ్బందితో అక్కడకు వెళ్లారు. పోలీసులను చూసి బైక్ పై పారిపోవడానికి ప్రయత్నం చేస్తున్న రాజశేఖర్, రాకేశ్ అనే నిందితులను అదుపులోకి తీసుకోని వారిని ప్రశ్నించగా, ముగ్గురికీ నేర చరిత్ర కలదని, వీరు ముగ్గురు 2021లో ప్రశాంత్ నగర్ కు చెందిన బండారి మొగిలి హత్య కేసులో నిందితులమని, జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదల అయ్యామని, కేసు ట్రయల్ కు వస్తోందన్నారు. దీంతో ప్రధాన నిందితుడి తిరుపతి వద్దకు వెళ్లి కేసు రాజీ పడదామని మిగతా రాజశేఖర్, రాకేశ్ లను అడగగా కేసు కొట్టుడుపోతుందని, కేసు రాజీ అవసరం లేదని తిరుపతి రాజీకి ఒప్పుకోలేదు. ఈ విషయంలో ముగ్గరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. గత మూడు రోజుల నుండి మాట్లాడదామని పిలిచిన తిరుపతి స్పందించకపోవడం, ఇట్టి కేసులో శిక్ష పడితే మా జీవితం నాశనం అవుతుందని, కుటుంబం ఇబ్బందులు పడతాయని తెలిపిన తిరుపతి రాజీకి ఒప్పుకోకపోవడం జరిగింది. తిరుపతిని హత్య చేస్తే గతంలోని హత్య కేసు నుండి తప్పించుకోవచ్చు అనే ఆలోచనతో ఈక్రమంలో శుక్రవారం తిరుపతి నడుపుతున్న ఎస్ఎం ఆన్లైన్ సెంటర్ వద్ద కు వచ్చి తిరుపతిపై కత్తులతో దాడి చేశామని తెలిపారు. వెంటనే నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. నిందితులు చెప్పిన సమాచారం ప్రకారం పంచుల సమక్షంలో వాఋ దాచిన ప్రదేశం నుండి రక్తపు మరకలు ఉన్న బట్టలు, దాడికి ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రజా జీవనానికి ,ప్రశాంతమైన వాతావరణంకు భంగం కలిగే విధంగా గొడవలు చేయడం, దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని సహించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలుతీసుకుంటామని, చట్టపరమైన కఠినంగా గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ హెచ్చరించారు.

## వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ లాంచ్ చేసిన నటి అనన్య నాగళ్ల

హైదరాబాద్‌లోని ఇన్‌ఓర్బిట్ మాల్‌లోని L-2 మెయిన్ ఆట్రియంలో వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల హాజరై, ఈవెంట్‌కు మరింత ఆకర్షణను జోడించారు.గోల్డ్ బార్ ఛాలెంజ్ అనేది బలం, నైపుణ్యాన్ని పరీక్షించే ఒక ఆట, ఇందులో పాల్గొనేవారు నిర్ణీత సమయంలో ఒక చేతితో లాక్ చేయబడిన బాక్స్ నుండి బంగారు బార్‌ను బయటకు తీయాలి.ఈ ఈవెంట్‌లో పాల్గొన్నవారు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, ఉత్సాహంగా పోటీపడ్డారు. విజేతలకు నగదు బహుమతులు, ఆకర్షణీయమైన బహుమానాలు లేదా ఇతర ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. అనన్య నాగళ్ల మాట్లాడుతూ, “ఈ గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ చాలా ఉత్తేజకరంగా ఉంది. పాల్గొనేవారి ఉత్సాహం, నైపుణ్యం చూసి ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడమే కాక, వినోదాన్ని కూడా అందిస్తాయి,” అని అన్నారు.
ఇన్‌ఓర్బిట్ మాల్‌లో జరిగిన ఈ ఈవెంట్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, ఉత్సవ వాతావరణంలో పాల్గొన్నారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

- సిఐటియు ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి
- దాసరిపాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**కబురు న్యూస్,యాదాద్రి భువనగిరి జిల్లా మే 3:**

భువనగిరి:-కార్మిక వ్యతిరేకి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.శనివారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ భువనగిరి పట్టణంలో అంగన్వాడి హమాలి ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలకు



పరిశ్రమలా యజమానులకు వివిధ రంగాల యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మిక వర్గ వ్యతిరేకని కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను యజమానాలకు కట్టబెడుతూ కార్మికుల శ్రమను దోచుకోవడానికి అవకాశం ఇస్తున్నారని 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులను యాజమాన్యానికి దాసులుగా చేస్తున్నదని,కార్మిక వర్గంపై అనేక రూపాల దాడి చేస్తున్నదని లక్షలాదిమంది కార్మిక వర్గం స్కీం వర్కర్లుగా అసంఘటిత రంగంలో ప్రభుత్వ రంగాల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా కార్మికులుగా పనిచేస్తున్నారని,నేటికీ ఎలాంటి చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని,స్కీం వర్కర్లను పర్మిట్ చేయాలని కార్మికులకు అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కార్మిక చట్టాలు అన్ని రంగాల్లో అమలు చేయాలని తదితర డిమాండ్ల పైన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,అంగన్వాడీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి,సత్తయ్య,వెంకటేశం,రామకృష్ణారెడ్డి,దినేష్, ఎల్లేష్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించనున్న ఎమ్మెల్యే:



**కబురు న్యూస్,భీమారం మే 3:**

అకాల వర్షాల వల్ల భీమారం మండలంలో నష్టపోయిన వరి, మామిడి, దెబ్బతిన్న ఇండ్లను ఆదివారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు

## పెగడ పల్లి లో పారిశుధ్య పనులను పర్యవేక్షించిన జైపూర్ ఎంపిఓ బాపూ రావు



**కబురు న్యూస్, జైపూర్ మే 3:**

జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా శనివారం పెగడపల్లి గ్రామ పంచాయతీనీ సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియ చేసినారు. వాటర్ అండ్ శానిటేషన్ కు సంభందించిన 7 రిజిష్టర్లను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్ నందు కంపోస్టు ఎరువు తయారు చేయాలని సూచించారు. నర్సరీని పరిశీలించి మొక్కలు 100శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీరు సరఫరా లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలనీ,పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే సరిచేయించాలని సూచించారు. ఇట్టి పర్యటనలో ఎంపిఓ వెంట పంచాయితీ కార్యదర్శి పావని పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాల బీభత్సం ఆల్మస్ డెయిరీ ఫార్మ్‌లో భారీ ఆస్థి నష్టం

**కబురు న్యూస్,యాదాద్రి భువనగిరి జిల్లా**



గత రాత్రి కురిసిన అకాల వర్షాలతో భువనగిరి జిల్లా, మగ్దంపల్లి రోడ్డులో, బోమ్మెపల్లి రైల్వే స్టేషనుకు సమీపంలో ఉన్న ఆల్మస్ డెయిరీ ఫార్మ్ (సర్వే నం. 722,723, 724) లో తీవ్ర నష్టం సంభవించింది. ఒకే సారి షెడ్ కులడం వల్ల గేదెలకు తీవ్ర గాయాలు, పంట పొలాలు నీటమునిగిపోయాయి మరియు భారీ షెడ్లు ధ్వంసమయ్యాయి కరెంట్ పోల్ లొ మరియు వైర్ల తెగి పడ్డాయి పంట పూర్తి గా నీటి పాలియందిఈ ఫార్మ్ యాజమాన్యమును షైనాజ్ బేగం, ముహమ్మద్ అరిఫ్, మరియు ముహమ్మద్ అబ్దుల్లా నిర్వహిస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగింది, అంచనా ప్రకారం నష్టం 5 లక్షల రూపాయలు వరకు ఉంటుంది అని అంచనా వేసారు ఈ సందర్భంగా రైతుషైనాజ్ బేగం గారు మీడియాతో మాట్లాడుతూ "మా జీవనాధారం కేవలం కొన్ని గంటల్లో కుప్పకూలిపోయింది. గేదెలకు తీవ్ర గాయాలు కావడం, మరియు పెద్ద షెడ్లు ధ్వంసం కావడం మాకు తీవ్రమైన నష్టాన్ని కలిగించింది. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు మాకు తక్షణ ఆర్థిక సహాయం చెయ్యాలి అని విజ్ఞప్తి చేసారు.

# ప్రజాకవి కొమిరె వెంకన్నకు డాక్టరేట్ పురస్కారం

- హర్షం వ్యక్తంచేసిన ప్రముఖులు

**కబురు న్యూస్,మహబూబాబాద్ మే 3:**

మహబూబాబాద్. జిల్లా చెందిన ప్రముఖ ప్రజాకవి, సాహితీవేత్త, సామాజిక ఉద్యమనేత కొమిరె వెంకన్నకు డాక్టరేట్ పురస్కారం లభించింది. ఈసందర్భాన్ని పురస్కరించుకుని మానుకోట జిల్లా కేంద్రంలో కొమిరె వెంకన్నకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ గుండెలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో బొకే శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ 'సాకి వికాస్" పేరుతో సాహిత్య లోకానికి కొమిరె వెంకన్న చేసిన సేవలకు గుర్తింపే ఈ డాక్టరేట్ పురస్కారం అని కొనియాడారు. అపిలేటెడ్ కాలిఫోర్నియా యుస్ఏ అనుబంధ న్యూ లైఫ్ థియోజికల్ యూనివర్సిటీ వారు అందజేస్తున్న ఈ పురస్కారం మానుకోటకే గర్వకారణమన్నాడు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డ వర్గంలో జన్మించిన కొమిరె వెంకన్న తాను ఎదుర్కొన్న అసమానతల పరిస్థితుల నేపద్యాన్నే అక్షరాయుధంగా మలచుకొన్న తీరు అద్భుతమని కీర్తించాడు. కొమిరె వెంకన్న ఆకలి, పేదరికం, అంటరాని, అసమానతల నుండి ఉద్భవించిన అక్షరాలే తూటాలై ప్రజల అజ్ఞానాన్ని తూట్లు పొడిచి, ప్రజా చైతన్యానికి దిక్సూచిగా నిలిచాయని అన్నాడు. కవి



రచయితగానే కాకుండా గాయకుడిగా ఎన్నో పాటలు, గేయాలు పాడిన బహుముఖ ప్రజ్ఞాశాలి కొమిరె వెంకన్న అని అన్నాడు. విప్లవాలకు, ఉద్యమాలకు పురిటిగడ్డ మానుకోట గడ్డ నుండి ఉద్భవించిన కొమిరె వెంకన్న జీవిత పోరాటం సమాజానికి కరదీపిక అని అన్నాడు.చీకట్లను చీల్చుకుంటూ తరాజువ్వలా, ఎగసిపడే కెరటంలా కొమిరె వెంకన్న రచనలు సమాజానికి మేల్కొలుపు అని అన్నాడు. మనతోనే మనమధ్యనే వుంటూ ప్రపంచం గుర్తించబడ్డ కళామ్మతల్లి ముద్దు బిడ్డగా కొమిరె వెంకన్న సాయిత్య రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంకా ఈకార్యక్రమంలో కవి, గాయకుడు మావూరు మల్లేష్, అనిల్, ఆనంతుల అజయ్, ప్రశాంత్ రాయ్, గుండెల ప్రణయ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మోటకొండూరు ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్

- ప్రథమ బహుమతి సొంతం చేసుకున్న మోటకొండూర్ లెవెన్ వారియర్స్
- ముఖ్యఅతిథిగా ఎస్వోటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహా రెడ్డి
- గెలుపొందిన మొదటి నగదు 31వేలు,శిల్డ్ అందజేత

**కబురు న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా మే 3:**

మోటకొండూరు మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం.డి,చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు,చామల బాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత నెల 20 తారీఖున నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో 22 టీములకు పాల్గొన్నాయి.శనివారం ఫైనల్ కు చేరిన టీమ్ లు మాటూరు టీం,మోటాకొండూర్ లెవెన్ వారియర్స్ చేరుకోగా మోట కొండూరు లెవెన్ వారియర్స్ విజయం సాధించింది.మొదటి బహుమతి మోటా కొండూరు లెవెన్ వారియర్స్ కు 31వేలు,రెండవ బహుమతి



మాటూరు టీం 21వేలు నగదు బహుమతి,షీల్డ్ ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం పి ఎల్ టోర్నమెంట్ ఏర్పాటుచేసిన చామల భానుచందర్ రెడ్డిని అభినందించారు.మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేయాలని యువతను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.గెలుపు ఓటములు సహజమని,యుతవ సన్మార్గంలో నడవాలంటే మీరే దిక్సూచిగా వ్యవహరించాలి వారి తల్లి తండ్రుల పాత్ర ఎంతో అవసరం అని గంజాయి,డ్రగ్స్,ఆన్ లైన్ బెట్టింగ్స్ ఆడి నిండు ప్రాణాలు బలిచేసుకోవద్దని యువతకు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్,ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి,చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి,చామల సురేష్ రెడ్డి,క్రీడల ఆర్గనైజర్ లు కర్రె ప్రవీణ్, శ్రీకాంత్, పృధ్వి, మహేష్, ప్రదీప్, భీమర్జున్, విజయ రెడ్డి, ఇలియాజ్, అవినాష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటిత ఉద్యమాలతోనే కార్మిక హక్కులు సాధించబడతాయి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**కబురు న్యూస్,మహబూబాబాద్ జిల్లా మే 3:**

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వాలు తమ నియంతృత్వ ధోరణితో కాలరాసిన హక్కులను మే డే స్పూర్తితో సంఘటిత ఉద్యమాలను కొనసాగించి తమ హక్కులను సాధించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారుమేడే వారోత్సవాలలో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో తట్టుపల్లి గ్రామంలో దొ%శీ%తు రామ్మూర్తి అరుణ పతాకాన్ని ఎదురవేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వలన సంపద కేవలం కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కావడం వల్ల మునుపెన్నడూ లేని విధంగా అసమానతలు పెరిగిపోయి నిరుద్యోగం, పేదరికం ,ఆకలి, ఆనారోగ్యం తీవ్రమయ్యాయని అన్నారు సోషల్ మీడియాను తమ అవకాశవాద రాజకీయాలకు పెద్ద ఎత్తున వాడుకుని ప్రజలలో అనవసర భ్రమలు పెంచుతూ విద్వేష రాజకీయాలతో తమ పాలనను సుదీర్ఘంగా కొనసాగించడానికి బిజెపి ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు ఐక్యంగా ఎదుర్కోవాలని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ ,బుడమ వెంకన్న, దొంతు సావిత్ర రవి, షేక్ గఫార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మధ్యావర్థులు అవసరం లేదు...



- నన్ను నేరుగా వచ్చి కలవచ్చు.
- సమస్యలు పరిష్కరిస్తాం
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**కబురు న్యూస్,మహబూబాబాద్ జిల్లా మే 3:**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంపోలీస్ శాఖ అనేది ప్రజలకు సేవ చేయడానికి ఉండే సంస్థ. ప్రతి పౌరుడు తమ సమస్యలు, అభ్యర్థనలు, ఫిర్యాదులు నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేసే హక్కు కలిగి ఉన్నారు. ఇందులో ఎటువంటి మధ్యవర్తులు, సిఫార్సుదారులు, లేదా ఎలాంటి ఇతర ప్రభావాలు అవసరం లేదు.ఎస్పీ ని కలవడానికి ఎవరైనా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి రావచ్చు.మేము ప్రజల అవసరాలను గౌరవించి, పారదర్శకమైన విధానాలతో స్పందించడానికి కట్టుబడి ఉన్నాము. ఎస్పీ కార్యాలయం ప్రతిరోజూ విధివిధానాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజలు తమ సమస్యలను స్వయంగా చెప్పగలగడం ద్వారా సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతుంది.మధ్యవర్తులు లేదా ఇతరులు ప్రజల సమస్యలను తప్పుగా లేదా వక్రీకరించిన విధంగా తెలియజేసే అవకాశం ఉంది. అందువల్ల, ప్రజల సౌకర్యార్థం మరియు న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో, ఎవరూ ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా ఎస్పీ ని కలవచ్చు.పోలీసులు ప్రజల స్నేహితులుగా ఉండే విధంగా వ్యవహరించడమే మా లక్ష్యం.

## ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం..



**కబురు న్యూస్, ఎల్కతుర్తి మండలం మే 3,**

తెలంగాణ గ్రామీణ దేవాలయాలకు అందించబడుతున్న ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తులు కోరుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పథకం కింద అర్హత కలిగిన ఆలయాలకు నెలకు రూ.4 వేలు నైవేద్యం కోసం, రూ.6 వేలు అర్చకునికి గౌరవ భృతి ఇవ్వనున్నట్లు మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. endowments.ts.nic.in వెబ్‌సైట్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 24వ తరీకు లోపు జిల్లా సహాయ కమిషనర్, దేవాదాయ శాఖ కార్యాలయానికి సమర్పించాలన్నారు.

## వోపా కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**కబురు న్యూస్, చొప్పదండి మే 3:**

వోపా కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో నేడు వోపా చొప్పదండి నియోజకవర్గ ఆధ్వర్యంలో స్థానిక చొప్పదండి బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ చౌరస్తాలో చలివేంద్రన్ని వోపా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వోపా జిల్లా ప్రధానకార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య పాల్గొన్నారు. వోపా ఆధ్వర్యంలో ప్రస్తుత రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి, కోకన్వీనర్ కట్ట విష్ణువర్ధన్ గార్లు మొట్టమొదట చలివేంద్రాలను ప్రారంభించారు. వారి సలహా మేరకు వాటిని కొనిసాగిస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే అన్ని చలివేంద్రాలకు మొదటి నుండి సహకరించడంతో పాటు చొప్పదండి నియోజకవర్గానికి కూడా వోపా రాష్ట్ర కోకన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ పదివేల రూపాయలు10 వేలు ఆర్థిక సహాయాన్ని విరాళంగా ఇస్తూ మానవాలి దాహం తీర్చడంలో వారి యొక్క మంచి హృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వోపా చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు పి. లక్షణాచారి, అధ్యక్షులు సామనపెల్లి శంకరయ్య ముఖ్య సలహాదారు గాలిపెల్లి బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి మహేష్, ఆర్థిక కార్యదర్శి గోవులకొండ శ్రీనివాస్ ఆది శేషాచారి ఈదులాయి నాగభూషణం, గోవులకొండ అనీల్ వడ్లూరి బ్రహ్మానందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉదయగిరి శీనన్న ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

**కబురు న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా మే 3:** ఉదయగిరి శీనన్న ఆశయ సాధన కోసం విద్యార్థి యువకులు కృషి చేయాలని,శీనన్న అడుగుజాడల్లో నడవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు.శనివారం రోజున భువనగిరిలోని సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఉదయగిరి శీనన్న 13వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా శీనన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఉదయగిరి శీనన్న భువనగిరి



ప్రాంతంలో సిపిఎం పార్టీలో అనేక ఉద్యమాలు నిర్వహించారు.శీనన్న ఈ భువనగిరి పట్టణంలో ఎస్ఎఫ్ఐ లో కీలకమైన పాత్ర వహించి,ఎస్ఎఫ్ఐ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు.ఎస్ఎఫ్ఐ నిలబెట్టడంలో సహాయశక్తులు కృషి చేయడం జరిగింది.అదేవిధంగా పట్టణ సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పట్టణంలో సిపిఎం పార్టీని నిర్మించడంలో కీలక పాత్ర వహించారు.శ్రీనన్న ఐలు సేవలందించారు.ఆయన మరణం భువనగిరి పట్టణానికి తీరని లోటు కావున శీనన్న యొక్క స్ఫూర్తిని తీసుకొని ఈ తరం విద్యార్థి యువకులు ప్రభుత్వ అవలంబిస్తున్న విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఆయన మరణం ఇప్పటికీ పట్టణ కమిటీకి తీరని లోటు అని,శీనన్న ఆశ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు గద్దె నరసన్న,జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,జిట్టా ధనాపరెడ్డి,కుటుంబ సభ్యులు ఉదయగిరి జగదీష్,మధుమోహన్,రాజు,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**కబురు న్యూస్, చిన్న శంకరంపేట మే 3:** చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ నాయకులు ప్రవీన్,రాఘవులు, దశ గౌడ్, వెంకటయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని సన్మానించిన కలెక్టర్ హనుమంతరావు



**కబురు న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా మే 3:** సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడేనికి చెందిన విద్యార్థి భరత్ చంద్రను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సన్మానించారు.గతంలో పదవ తరగతి విద్యార్థుల తలుపు తట్టే కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థి భరత్ ఇంటికి వెళ్లారు.అతని కుటుంబ పరిస్థితిని చూసి చలించి ఆర్థిక సహాయం అందించారు.చదువుకోవాలని,అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో భరత్ చంద్ర 438 మార్కులు సాధించాడు.దీంతో కలెక్టర్ అతడిని సన్మానించాడు.

# టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ పై చేయి చేసుకున్న బిజెపి కార్పొరేటర్

- కార్పొరేటర్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న ఉద్యోగులు

**కబురు న్యూస్, హైదరాబాద్ మే 3:** హైదరాబాద్ అబిడ్స్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సర్కిల్ -14 ఆఫీస్ లో మే 2వ తారీఖున శుక్రవారం నాడు విధులు విధి నిర్వహణలో ఉన్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ నరేష్, సెక్షన్ మున్షీలపై జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అనే బిజెపి కార్పొరేటర్ చేయి చేసుకున్నాడు. సదురు కార్పొరేటర్ చెప్పినట్టు వినాలని లేదంటే మీపైఅధికారులకు ఫిర్యాదు చేస్తారని దౌర్జన్యానికి దిగాడు. మీరు చెప్పినట్టు చేయడం కుదరదని సదరు టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ చెప్పడంతో నాకే ఎదుగు చెప్తావని సెక్షన్ ఆఫీసర్ పై చేయి చేసుకున్నాడు కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్. అందుకు నిరసనగా నిన్న శనివారం రోజున అబిడ్స్ ఆఫీసులో ఉన్న సర్కిల్ -14,15,16 సెక్షన్స్ కి సంబంధించిన ఉద్యోగులు అందరూ కూడా ధర్నా



చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతుగా బి ఎం ఇ యూ యూనియన్ నాయకులు అందరూ కూడా ఉద్యోగులకు మద్దతుగా నిలబడటం జరిగింది. బి ఎం ఇ యూ ప్రెసిడెంట్ ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, జోనల్ ప్రెసిడెంట్ మోహనదాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నటువంటి ఉద్యోగులపై చేయి చేసుకున్నటువంటి జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అనే బిజెపి కార్పొరేటర్ ని వెంటనే అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు. అతని కార్పొరేట్ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.

# నూతన జిల్లా కోర్టు భవన సముదాయం పరిశీలన



**కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.03)** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి లో నూతన జిల్లా కోర్టు భవన సముదాయాన్ని శనివారం రోజున పరిశీలించిన మల్కాజిగిరి కోర్టు జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి,అదనపు జిల్లా న్యాయమూర్తి రఘునాథ్ రెడ్డి,జిల్లా సివిల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాత్.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**కబురు న్యూస్, చింతపల్లి మే 3:** చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయినీపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెందిన మోర శ్రీరాములు తన ద్విచక్ర వాహనమైన పల్సర్ బైక్ %TS 05E%6181 నెంబర్ గల వాహనాన్ని శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు రోజు మాదిరిగానే నిలిపి ఉంచాడు. రాత్రి ఒంటిగంట సమయంలో అతని తండ్రి అయిన మోర రామచంద్ర బహిర్భూమికి వెళ్దామని బయటకు వచ్చి చూడగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిలిపి ఉంచిన వాహనం మంటల్లో కాలిపోతుండడం గమనించి మోర శ్రీరాములుకి చెప్పగా వచ్చి మంటలను ఆర్పి వేశాడు. మోర శ్రీరాములు చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై బి యాదయ్య తెలియజేశారు.

# ఘట్కేసర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ ని కలిసిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్

- బోర్లు అందుబాటులోకి తీసుకువచ్చి వేసవిలో ప్రజలకు సరిపడా నీరు అందేలా చూడాలి
- మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.3)** ఘట్కేసర్ మున్సిపాలిటీకి ఇంచార్జ్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న భాస్కర్ రెడ్డిని అయన ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతు ఘట్కేసర్ మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరా చాలా తగ్గుముఖం పట్టింది అని,పలు వార్డులో ఉన్న బోర్ లు అందుబాటులోకి తీసుకోవచ్చి వేసవిలో ప్రజలకు సరిపడా నీరు అందేలా చూడాలని,అదేవిధంగా పలు వార్డులో రోడ్లు గుంతలు పడి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది అవుతుంది అని,రోడ్లు,వాడాలు శుభ్రం చేపించాలని,చెత్త సేకరణ వాహనాలు పలు





వార్డులో సరిగ్గా రావడం లేదు అని,అదేవిధంగా రోడ్డుపై చెత్త వేస్తున్న వారి పై చర్యలు తీసుకోవలని కమిషనర్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్,ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మైసమ్మ గుట్ట మాజీ చైర్మన్ చిత్తరి యాదవ్,మాజీ వార్డు మెంబర్ నర్సింగ్ రావు,వెంకట్ నారాయణ,మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి,రఫిక్,ఖయ్యూం,సత్తి రెడ్డి,మల్లేశ్ యాదవ్,సిరాజ్,గోదా గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదే తెలంగాణ ప్రభుత్వ పథకాలు



**కబురు న్యూస్, కూకట్పల్లి ప్రతినిధి మే 3:** కూకట్పల్లి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైన పేద మధ్యతరగతి ప్రజల ను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదేనని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట ప్రకాష్ నగర్ లో శనివారం విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రమేష్ సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా భావిస్తూ ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు దగ్గర్నుంచి కులగణన చేపట్టడం వరకు రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టోచర్ ,నర్సింగ్ రావు ,అరుణ్, పర్వేజ్ ,మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను పరిశీలించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోరిక సాయి శంకర్



**కబురు న్యూస్, మహబూబాబాద్ జిల్లా మే 3:** మహబూబాబాద్ జిల్లాభద్రాచలం పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో భద్రాద్రి పట్టణ అభివృద్ధి కోసం పలు సీసీ రోడ్లు మరియు సైడ్ కాలువలు పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు పోరిక సాయి శంకర్ వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎడారి ప్రదీప్,ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్,జిందా ఖాన్,ప్రశాంత్,మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ నాయక్,బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- మానుకోట ఎమ్మెల్యే డా:మురళి నాయక్

**కబురు న్యూస్,మహబూబాబాద్ జిల్లా మే 3** మహబూబాబాద్ జిల్లా యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పేర్కొన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ష0తన రామరాజు తో కలిసి ఆవిష్కరించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి



లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని డాక్టర్ మురళి నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, సుధీర్, శ్యామ్, రంగారెడ్డి తదితరులు పాల్గొనగా, అనంతరం డ్రగ్స్,గుట్కా, మాదకద్రవ్యాలపై రూపొందించిన పోస్టర్లు కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆవిష్కరించారు.

# ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన ర్యాకల శ్రీనివాస్



**కబురు న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా (మే.03)** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన గుండెగల్ల ఆంజనేయులు అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు,ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత ర్యాకల శ్రీనివాస్ మృతుని నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన వంతు సహాయంగా రూ.5000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు

# మర్రిపాలెం చెక్‌పోస్ట్ వద్ద బంద్,ఆదివాసీల డిమాండ్లతో ఉద్యమం??

**కబురు న్యూస్,కొయ్యూరు,మే 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా,కొయ్యూరు మండలం,మూలపేట పంచాయతీలోని మర్రిపాలెం చెక్‌పోస్ట్ వద్ద డీఎస్సీ సాధన కమిటీ,ప్రజా సంఘాలు,ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీల పిలుపు మేరకు నిన్న జరిగిన బంద్‌లో గిరిజన ప్రజలు,నిరుద్యోగులు,పార్టీలకతీతంగా నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.2024 ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌లు అల్లూరి జిల్లా,మన్యం ప్రాంతంలో జీవో నెం. 3కి ప్రత్యామ్నాయం తెస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత డీఎస్సీలో ఆదివాసీలకు న్యాయం చేయాలని,జీవో నెం. 3కి ప్రత్యామ్నాయ చట్టం తీసుకురావాలని,5వ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని గిరిజన ప్రజలు, నిరుద్యోగులు నినాదించారు. ఈ కార్యక్రమంలో



ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సీపీ కొయ్యూరు మండల అధ్యక్షుడు బిడిజాన అప్పారావు , జెడ్పీటీసీ వార నూకరాజు గారు మాట్లాడుతూ, ఆదివాసీ చట్టాలను పట్టించుకోకపోవడం వల్ల అల్లూరి జిల్లా భవిష్యత్తులో మణిపూర్‌లా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.జీవో నెం. 3 అమలులో లేకపోవడం వల్ల షెడ్యూల్డ్ ప్రాంతాల్లో సుమారు 400 ఉపాధ్యాయ పోస్టుల్లో కేవలం 6 శాతం,అంటే 28 పోస్టులు మాత్రమే ఆదివాసీలకు కేటాయించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వంలో పదవుల్లో ఉన్న ఆదివాసీ నాయకులు ఈ అన్యాయంపై ఆలోచించాలని,గిరిజనుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆదివాసీల డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళన చెస్తూండగా ఈ కార్యక్రమానికి ఏదోక విధంగా అడ్డుకోవాలని, భగ్నం చెయ్యాలని నిరసనకారులను చెస్తున్న వారిపై అరెస్టు చేసిన పోలీసులు. మర్రిపాలెం చెక్ పోస్ట్ వద్ద జరుగుచున్న బందులో పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేసి తరలించారు.అరెస్టులు మాకు కొత్త కాదు.మా లక్ష్యం జి వో 3కి ప్రాథ్యామ్నాయ సాధన అనే నినాదాలు చేస్తూ అరెస్టాయ్యారు.కొయ్యూరు జడ్పీటీసీ వారా నూకరాజు, ఎంపీటీసీ బిడిజానా అప్పారావు, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలాపు సూరిబాబు,జైభీమ్ అధ్యక్షులు డీ.అప్పారావు, పేట్ల గాంధీ,ఉల్లి రాం మూర్తి, మూలపేట పెసా ఉపాధ్యక్షులు, దేపురి రాజు,దౌనూరు సర్పంచ్ పొట్టిక పోతురాజు,దూరి కృష్ణ,దొండ ప్రసాద్ లను అరెస్ట్ చేశారు.

## మహాభారతంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**కబురు న్యూస్, రామాపురం, మే 3:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురం మండలంలో జరుగుతున్న మహాభారతంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ద్రౌపతి, కృష్ణుడు పాండవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రామాపురంలో జరుగుతున్న మహాభారతానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరిగిందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మహాభారతం కమిటీ సభ్యులకు సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మహిళలు, వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి తమ మనువడు సాకేత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంటపంపల్లె సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో ఒంటిమిట్ట



**కబురు ఒంటిమిట్ట న్యూస్, మే 3** ఒంటిమిట్ట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు మంటపం పల్లి గ్రామ సచివాలయం నందు ఎంపీడీవో కుళాయి బాబు ఆకస్మిక తనిఖీ చేశారు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు వివిధ సర్వే లలో పురోగతి సాధించాలని సచివాలయ స్టాఫ్ కి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ గారు పాల్గొన్నారు.

## సచివాలయాలలో మొబైల్ ఆధార్ కేంద్రం

**కబురు న్యూస్, ఒంటిమిట్ట మే 3** ఒంటిమిట్ట మండలంలోని గ్రామ సచివాలయాల్లో మీ 5 తేదీ నుండి 8 తేదీ వరకు మొబైల్ ఆధార్ కేంద్రాల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కులాయి బాబు ప్రకటన తెలిపారు ఈ అవకాశాన్ని చేసుకోవాలని కోరారు

## ఈ నెల 7న గుంటూరు కు రానున్న సీఎం చంద్రబాబు..



**కబురు న్యూస్, గుంటూరు మే 3** గుంటూరు పట్టణం లోని శంకర్ విలాస్ వద్ద నిర్మించే ఓవర్ బ్రిడ్జి కి మే 7వ తేదీన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారు. ఈ శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణావికి కేంద్రం 98 కోట్ల నిధులను మంజూరు చేసింది.

## నిరంతర పోరాట ఫలితం: జనగణన-కులగణనపై రాహుల్ గాంధీ చారిత్రాత్మక విజయం

- **చిలమత్తూరు మోహన్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**కబురు న్యూస్,కదిరి,మే 03:** కాంగ్రెస్ నాయకుడు,లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కులగణన కోసం చేసిన అవిరామ పోరాటం భారతదేశ సామాజిక న్యాయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన విజయాన్ని సాధించింది,భారత్ జోడో యాత్ర,భారత్ జోడో న్యాయ యాత్రల ద్వారా ఆయన కుల ఆధారిత డేటా అవసరాన్ని దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు.కుల డేటా లేకపోవడం వల్ల వెనుకబడిన వర్గాలు,షెడ్యూల్డ్ కులాలు,తెగలు ఎదుర్కొంటున్న అన్యాయాలను స్పష్టంగా వెల్లడించారు.పార్లమెంట్‌లో గట్టి వాదనలు,బహిరంగ సభలు,సోషల్ మీడియా ద్వారా కులగణనను సమాజాన్ని ఏకం చేసే, న్యాయం నిర్మించే ఆయుధం గా ప్రచారం చేసి 1931 తర్వాత తొలిసారి కులగణన నిర్వహణకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు.ఫలితంగా 2025 ఏప్రిల్ 30న జనాభా గణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఈ ఐతిహాసిక విజయం సాధ్యం చేసిన రాహుల్ గాంధీ కి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సభ్యులు రఘువీరా రెడ్డి,సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు,శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఏం.హెచ్ ఇనాయతుల్లా,కదిరి కాంగ్రెస్ నాయకులు మోహన్ గాంధీ చిలమత్తూరు కదిరి కాంగ్రెస్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కులగణన ద్వారా రిజర్వేషన్ల విస్తరణ,వనరుల సమ పంపిణీతో అణగారిన వర్గాలకు న్యాయం జరిగే దిశగా రాహుల్ గాంధీ నాయకత్వం భారతదేశాన్ని సమానత్వ,అభివృద్ధి మార్గంలో నడిపిస్తుందని మేము దృఢంగా విశ్వసిస్తున్నామన్నారు.

## రాజధాని పునర్నిర్మాణం వేళా.. పల్నాడు ఆశలు చిగురిస్తున్నాయ్..!

- **ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**కబురు న్యూస్, పల్నాడు మే 3:** ఏపీ కలల రాజధాని పునర్నిర్మాణం పనులు శుక్రవారం అమరావతితో ప్రధాని చేతులు మీదిగా దిగ్విజయంగా ప్రారంభమైన వేళా.., వెనకబడ్డ ఎగువ పల్నాడు ప్రాంత ఆశలు కూడా చిగురించబోతున్నాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు రూ. 50 వేల కోట్లతో ప్రారంభమయ్యే రాజధాని పనులతో ఎగువ పల్నాడు కూడా సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో పురోగతి సాధించబోతుందని తెలిపారు. మౌళిక రంగాలు, కనీస అవసరాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం నేతృత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొగ్గుచూపుతున్నారని.., తద్వారా పల్నాడు ప్రాంతం కూడా పారిశ్రామీకంగా ప్రగతి సాధిస్తోందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధికి ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నానని అమరావతి సాక్షిగా హామీ ఇచ్చారని, త్వరలో మాచర్ల నియోజకవర్గంలో రోడ్లు, తాగు, సాగు నీటి ప్రాజెక్టు నిర్మాణాలు పరుగులు పెడతాయని పేర్కొన్నారు. ఐదేళ్లుగా పాడుపడ్డ ప్రాంతంగా ఉన్న అమరావతి దినదిన ప్రవర్ధమానంగా నూతన హంగులతో, కొత్త సొగబులతో దేశానికే మకుటాయమాన రాజధానిగా చంద్రబాబు తీర్చిదిద్దుతారని జోస్యం చెప్పారు. రాజధాని పునర్నిర్మాణాలకు కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని మోదీ చెప్పడం., ఏపీ అభివృద్ధి పట్ల ఆయనకున్న దక్షత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వెల్లడించారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో రాజధాని పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసి.., ఏపీ అభివృద్ధికి అన్నీ విధాలుగా వెన్నుదండుగా నిలబడతానని ప్రధాని హామీ ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే జూలకంటి హర్షం వ్యక్తం చేశారు.

## రైతాంగ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తా:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**కబురు న్యూస్, గుడివాడ మే.03.** రూ.32లక్షలతో విన్నకోట మీడియం డ్రైన్ లో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము....దశాబ్దాల సమస్య పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన... రైతాంగంగుడివాడ నియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ... వారి అభ్యున్నతికి కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో విన్నకోట మీడియం డ్రైన్ లో రూ.32లక్షలతో జరుగుతున్న పూడికతీత పనులను రైతులు మరియు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పూడిక పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. దశాబ్దాలుగా పరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కరిస్తున్న రాముకు పరివాహక రైతులు ధన్యవాదాలు తెలియచేశారు. గతంలో రైతులందరం కలిసి కొద్దిపాటి పనులు చేసుకునే వారమని, ఎమ్మెల్యే రాము చొరవతో జరుగుతున్న పూడికత పనుల వల్ల ముంపు సమస్య తొలగి తమకు అధిక దిగుబడి కూడా లభిస్తుందని చింతలగుంట,కూరాడ, పురిటిపాడు, విన్నకోట, చిన్నగోన్నూరు, పరిసర ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.కూరాడ, విన్నకోట మీడియం డ్రైనేజీలో జరుగుతున్న పూడికతీత పనుల వల్ల 9 కిలోమీటర్ల విస్తీర్ణంలోనీ ఆయికట్టుకు అనేక సమస్యలు



తొలగిపోతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ఎన్నికలకు ముందు కాలువల్లో నెలకొన్న సమస్యలతో రైతుల పడుతున్న కష్టాలను చూసిన తాను... కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతాంగ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా పంట కాలువలు మరియు డ్రైనేజీల ఆధునికరణకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నీటి సంఘాల వ్యవస్థను ప్రవేశపెట్టడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో సీజన్ కు ముందే కాలువల్లో పూడికతీత, మరియు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, డ్రైనేజ్ ఏఈ భోగేంద్ర ప్రసాద్ , కూటమి నాయకులు నరేంద్ర, బొర్రా ప్రసాద్, బొర్రా మధుసూదన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## బంకు రామిరెడ్డిని మంత్రివర్యులు ఆత్మీయ పలకరింపు



**కబురు న్యూస్, రామాపురం, మే 3:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు శనివారం రామాపురం మండలం పర్యటన సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు బంకు రామిరెడ్డిని మంత్రివర్యులు ఆయన ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి ఆయన యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో టీడీపీ సీనియర్ నాయకులు బంకు రామిరెడ్డి పలు అంశాల గురించి మంత్రివర్యులకు వివరించారు. మంత్రివర్యులు ప్రత్యేకంగా బంకు రామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పలకరించడంతో బంకు రామిరెడ్డి మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్లముదివీడు హరిజనవాడలో శాశ్విత నీటి సమస్యకు చర్యలు



- **నీటి సమస్యపై మంత్రిని కలిసిన గొర్ల ముదివీడు గ్రామ ప్రజలు**
- **నీటి సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి**
- **తక్షణం నూతన బోరువేయాలని అధికారులకు సూచించిన మంత్రివర్యులు**

**కబురు న్యూస్, రాయచోటి, మే 3:-** రాయచోటి మండలం, గొర్లముదివీడు హరిజనవాడలో నీటి సమస్య ఉందని ఆ గ్రామ ప్రజలు శనివారం స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని కలిసి తమ సమస్యలు తెలిపారు. దీంతో మంత్రివర్యులు వెంటనే స్పందించి గొర్లముదివీడు హరిజనవాడలో నూతన బోరు వేసి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలిపారు. దీంతో గొర్లముదివీడు హరిజనవాడ ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రస్తుతం నీటి సమస్య ఉన్న ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## చేపల వేటకు వెళ్ళి తప్పిపోయిన వారిని కాపాడిన ఎస్ఐ సమందర్ వలి



- **పల్నాడు పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**

**కబురు న్యూస్, వెల్దుర్తి మండలం మే 3,** పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం గ్రామంకు చెందిన కొడమంచిలి నాగేశ్వరరావు కుమారుడు శ్రీను అలియాస్ శ్రీను వెంకట్ అతని భార్య అయిన కొడమంచిలి ధనలక్ష్మి ఇద్దరు చేపలు పట్టే పని కోసం పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని జెండాపెంట గ్రామం దగ్గర మర్రిచెట్టు ముందే ప్రాంతం దగ్గరకు ఏప్రిల్ 19 వ తేదీన వచ్చారు. వేటకు కృష్ణ నదిలో వెళ్లి ది.02.05.2025వ తేదీన ఉదయం 07.00 గంటలకు దారి తప్పి, రాత్రంతా కూడ నీరు, ఆహారం లేకుండా కొత్తపుల్లారెడ్డి గూడెం అడవుల్లో ఉండి, దారి తెలియకపోవడంతో మరుసటి రోజు ఉదయం అనగా 03.05.2025వ తేదీన ఉదయం 09.00 గంటలకు Dial 100 ఫోన్ చేయగా, మాచర్ల రూరల్ సిఐ ఎస్కే. నఫీష్ బాష ఆదేశాల మేరకు వెల్దుర్తి ఎస్ఐ షేక్.సమందర్ వలి వెంటనే స్పందించి, వారి యొక్క ఫోను లొకేషన్ తెలుసుకొని, సిబ్బంది సహాయంతో వారి యొక్క జాడని కనుక్కొని, వారిని అక్కడి నుండి సురక్షిత ప్రాంతానికి తీసుకొని వచ్చారు. వెంటనే స్పందించి తమ ప్రాణాలు కాపాడి సురక్షిత ప్రాంతానికి తీసుకువచ్చిన పల్నాడు జిల్లా పోలీసు వారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్





కబురు సినిమా మే 03:
ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రిలపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.




## చిరు సరసన మరోమారు నయనతార

### అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు

కబురు సినిమా మే 03:
చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

## శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



కబురు సినిమా మే 03:
ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



## కార్తి వరుస సీక్వెల్స్ అప్డేట్..

### ఈ సినిమాలకు ఆడియన్స్ లో భారీ హైప్

కబురు సినిమా మే 03:
నాని హీరోగా వచ్చిన 'హిట్ 3'చిత్రం క్లైమాక్స్‌లో కనిపించి సర్‌ప్రైజ్ చేశాడు కార్తి. ఏసీపీ వీరప్పన్ పాత్రలో కనిపించిన కార్తి.. 'హిట్'ఫ్రాంచైజీలో రాబోయే నాలుగు భాగంలో హీరోగా నటించడం దాదాపు కన్‌ఫర్మ్ అయినట్టే. ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటి వరకూ నటించిన వాళ్లంతా టాలీవుడ్ హీరోలే.హిట్ 1లో విశ్వక్సేన్, హిట్ 2లో అడవి శేష్, హిట్ 3లో నాని నటించారు. ఇపుడు కార్తి ఎంట్రీ విశేషం అని చెప్పుకోవాలి. హిట్ 4 కోసం ఓ మర్డర్ మిస్టరీ కూడా సిద్ధంగా ఉన్నట్లు దర్శకుడు శైలేష్ కొలను, హిట్ 3 చివర్లో కార్తీ ఇంట్రడక్షన్ తో కన్ఫామ్ చేశాడు.మరోవైపు తమిళంలో బ్యాక్ టు బ్యాక్ సీక్వెల్స్‌లో నటిస్తున్నాడు కార్తి. ప్రస్తుతం 'సర్దార్'సీక్వెల్ షూటింగ్ జరుగుతోంది. ఇది పూర్తవగానే 'ఖైదీ 2'లో నటించబోతున్నాడు. తాజాగా ఈ విషయంపై దర్శకుడు లోకేష్ కనగరాజ్ క్లారిటీ ఇచ్చాడు. ప్రస్తుతం రజినీకాంత్‌తో 'కూలి'తీస్తున్న లోకేష్.. తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' అని స్పష్టం చేశాడు. ఈ ఏడాది సెకెండాఫ్ లో ఈ సినిమా సెట్స్‌కు వెళ్లబోతోంది.మరోవైపు కార్తి పోలీస్ ఆఫీసర్‌గా నటించిన 'ఖాకీ'చిత్రానికి కూడా సీక్వెల్ తెరకెక్కబోతోంది. దర్శకుడు వినోద్ ఈ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఇప్పుడిక 'హిట్ 4'కూడా ఈ లిస్ట్‌లో చేరింది. మొత్తానికి వరుస సీక్వెల్ సినిమాలలో చేయబోతున్నాడు కార్తి.

## చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్



కబురు సినిమా మే 03:
ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్దర్శనలో పలహల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- సమాచారం.

### ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభం

## నాని లేకుండానే చిన్ననాటి ఘటనలపై షూట్




కబురు సినిమా మే 03:
నాని హీరోగా నటించిన హిట్ థర్డ్ కేస్ అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు 29 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు- ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన పెడితే, ది ప్యారడైజ్ షూటింగ్ నుంచి ప్రారంభమైంది. అయితే, ఇంకా హిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో నాని షూట్‌లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలోనే నాని చిన్ననాటి ఎపిసోడ్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని అమెరికా ప్రమోషన్స్ కోసం వెళ్లారు. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చి కొంత రెస్ట్ తీసుకోబోతున్నాడు. ఆ తర్వాత నాని కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నాడని, 18 నుంచి జరగబోయే షూట్‌లో పాల్గొనబోతున్నట్లు- తెలుస్తోంది. ఇక ముందుగా టాకీ పార్ట్ కొంత షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్‌తోనే ఒక్కసారిగా ఈ సినిమా మీద అన్ని వర్గాల్లో చర్చ మొదలైంది. సికిందరాబాద్ ప్యారడైజ్ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు- ప్రచారం జరుగుతోంది. ఒక రకంగా రియల్ ఇన్సిడెంట్స్‌ని బేస్ చేసుకుని కథ రాసుకున్నట్లు- కూడా ప్రచారం జరుగుతోంది, కానీ దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ- ఇంకా లేదు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను సహనిర్మాణం చేసేందుకు సరిగమ సంస్థ కూడా రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com